విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శనివారం, ఆగష్టు 30 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 314


## ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది


# టోక్యో సదస్సులో ప్రధాని మోదీ



**న్యూ ఢిల్లీ :** భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని జపాన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని, విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని అన్నారు. పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారత్ అభివృద్ధిలో జపాన్ కీలక భాగస్వామి అని అన్నారు. 'ప్రపంచం కేవలం భారతదేశాన్ని మాత్రమే చూడటం లేదు. భారత్‌పై ఆశలు పెట్టుకుంది. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించింది. మెట్రో రైళ్ల నుంచి సెమీకండక్టర్లు, స్టార్టప్‌లు.. ఇలా అనేక రంగాల్లో తోడ్పాటు అందించింది. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి' అని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు.భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. భారత్-జపాన్ ప్రభుత్వ పరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు చెప్పారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరిం చారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్‌లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోదీ సూచించారు.

## మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు రాహుల్ గాంధీ

# క్షమాపణ చెప్పాల్సిందే అమిత్ షా డిమాండ్



**న్యూ ఢిల్లీ :** బిహార్ 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ కార్యర్తలు ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డిమాండ్ చేశారు. అసోం గువాహటిలో నిర్మించిన రాజ్‌భవన్ బ్రహ్మపుత్ర వింగ్‌ను ప్రారంభించిన షా, బిహార్‌లో రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని దూషించడంపై స్పందించారు. రాహుల్ రాజకీయాలు మరింత దిగజారిపోయా యని, దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని షా అన్నారు. రాహుల్ చేసింది 'ఓటర్ అధికార యాత్ర' కాదని, ఓటు బ్యాంకు కాపాడుకునేం దుకు చేస్తున్న 'చొరబాటుదారుల రక్షణ యాత్ర' అని ఆయన దుయ్యబట్టారు. ఏ ప్రజాస్వామ్యా నికి అయినా ఎన్నికలే ఆత్మ అని, ఆ వ్యవస్థను కలుషితం చేయడానికి చొరబాటు దారులను అనుమతిస్తే దేశం ఎలా సురక్షితంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు."ప్రపంచం మొత్తం ప్రధాని మోదీ ని గౌరవిస్తోంది. కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత రాజకీయాల్లో దూషణలు, ధిక్కారాలతో ప్రతికూల రాజకీయాలను ప్రారంభించారు. బిహార్‌లో చొరబాటుదారులను రక్షించే ఒక యాత్రను ఆయన చేపట్టా రు. అందులో కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిని అత్యంత జిగుప్సాకరమైన భాషలో దూషించారు. అలాంటి మాటలు మాట్లా డితే అధికారం వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తు న్నారా? ఇలాంటి ప్రయత్నాలను నేను ఖండిస్తున్నాను. రాహుల్ గాంధీ- మీకు కొంచమైనా సిగ్గుమిగిలి ఉంటే మోదీకి, ఆయన తల్లికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను."- అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి మరణించిన వ్యక్తిపై దూషణలా మోదీ తల్లి పేద కుటుంబంలో జీవితాన్ని గడిపారని, తన పిల్లలను విలువలతో పెంచారని అమిత్?షా అన్నారు. తన కుమారుడు నమ్మకమైన నాయకుడిగా ఎదగడానికి ఆమె దోహదపడ్డారని తెలిపారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం

**హైదరాబాద్:** నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయణ గూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.ప్రాంతాల్లో వర్షం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. ప్రాంతాల్లో వర్షం కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది బయటకు రావద్దని స్పష్టం చేసింది.

## పింఛన్ల పంపిణీలో ఆలస్యానికి చెక్

# మంత్రి సీతక్క కీలక ప్రకటన



**హైదరాబాద్ :** ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు చేస్తోంది. ఈ పథకం లక్ష్యం ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా ఇవ్వడం. ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్‌ఐవీ బాధితులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు వంటి అనేక వర్గాలకు ఈ పింఛన్లు ఒక ఆశ్రయం లాంటివి. ప్రస్తుతం మొత్తం పదకొండు రకాల పింఛన్లు ఈ పథకం కింద అందజేస్తున్నారు.అయితే పింఛన్ దారులు డబ్బులు అందజేసే క్రమంలో వారి ఫింగర్ ప్రింట్ తీసుకునేందుకు ఇప్పటి వరకు 2జీ అధారిత ఫింగర్ ప్రింట్లను వాడేవారు. దీంతో అటు సిగ్నల్ రాక.. ఇటు ఫింగర్ ప్రింట్ సరిగ్గా పడక.. కూలి పనులు చేసే వారు, శారీరకంగా బలహీనులు, రోగులు వంటి వారికి పింఛన్ పొందడంలో అనేక సమస్యలు ఎదురయ్యేవి. ఈ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిష్కారాన్ని ప్రవేశపెట్టింది. ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ ద్వారా ఇప్పుడు ధృవీకరణ జరగనుంది. దీని వలన 'సరైన వ్యక్తికి సరైన పింఛన్ సరైన సమయంలో' అందేలా ఒక పారదర్శక విధానం అమల్లోకి వస్తోంది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.15.50 కోట్ల బడ్జెట్ కేటాయించి..తీసుకునేందుకు ఇప్పటి 5 ఆధారిత %వా%1 ఫింగర్ ప్రింట్ పరికరాలు, స్మార్ట్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,300 బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు పరికరాలు పంపిణీ చేయనున్నారు. ములుగు జిల్లా పస్రా కేంద్రంలో మంత్రి సీతక్క , కలెక్టర్ టీఎస్ దివాకర్ కలిసి ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పోస్టుమాస్టర్లకు పరికరాలు చేరను న్నాయి. ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి బాధ్యతను చేపట్టింది. నూతన టెక్నాలజీ వల్ల ధృవీకరణ ప్రక్రియ కేవలం మూడు సెకన్లలో పూర్తవుతుంది. ఇక లబ్ధిదారులు పొడవాటి క్యూల్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా.తక్షణమే పింఛన్లు పొందగలుగుతారు.

## స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



**హైదరాబాద్ :** విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. స్కాలర్ షిప్‌లు విడుదల చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని మండిపడ్డారు. స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.

## ఉగ్రవాదంపై పోరులో ఆపరేషన్ సిందూర్

# ఓ సువర్ణాధ్యాయం



**న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ- రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లాడారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒక వంతు లాభాలను ఆర్జిస్తున్నాయని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు.ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ.. స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని.. భారతదేశంపై దాడి చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ వ్యవస్థ సృష్టికి ప్రభుత్వ రంగ సంస్థలు దోహదం చేశాయని.. ఇది వారికి చాలా గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణలు, పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యం ద్వారా జాతీయ భద్రతలో స్వావలంబన సాధించడంలో పీఎస్‌యూలు ప్రధాన పాత్ర పోషించాయని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ.. స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు.వ్యవసాయం, మైనింగ్, అన్వేషణ, తయారీ, ప్రాసెసింగ్, సేవలు వంటి అనేక రంగాల్లో పీఎస్‌యూలు కీలక పాత్ర పోషించాయని.. మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యతల్లో ఒకటని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## తెలంగాణలో యూరియా కొరతకు చెక్

# మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్ :** ప్రస్తుతం తెలంగాణలో యూరియా కొరత విపరీతంగా పెరిగిపోయి.. ఏ జిల్లాలో చూసినా పెద్ద పెద్ద క్యూలు కనిపిస్తున్నాయి. అయిన ప్పటికీ.. ఆ రోజు యూరియా అందు తుందన్న గ్యారెంటీ లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతుల ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం ఉన్న వారికి మాత్రమే యూరియా మంజూరు చేయడం వల్ల మిగతా రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో యూరియా కొరత అధికంగా ఉండటంతో.. అక్కడ రైతులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితులకు చెక్ పెడుతూ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.యూరియా సమస్య ఉండదిక.తెలంగాణ రైతాంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య యూరియా కొరత. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కోసం సాగుతున్న క్యూలు రైతుల ఇబ్బందులను స్పష్టంగా చూపిస్తున్నాయి. ప్రతి రోజు యూరియా దొరుకుతుందన్న హామీ లేకపోవడంతో పంటల భవిష్యత్తుపై అనిశ్చితి పెరిగింది. ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉన్నవారికే సరఫరా జరుగుతుండటం కౌలు రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. అదనంగా సెప్టెంబర్ మొదటి వారంలో గంగవరం, ధామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి 29,700 మెట్రిక్ టన్నుల సరఫరా వస్తుందని తెలిపారు. ఈ సరఫరా ఆధారంగా ఆదిలాబాద్, వరంగల్, జడ్చర్ల, గద్వాల్, మిర్యాలగూడ, సనత్ నగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు ఎరువులు పంపిణీ కానున్నాయి. అక్కడి నుంచి జిల్లా డిమాండ్‌ను బట్టి రైతులకు సరఫరా చేస్తారు. దీనివల్ల ఈ ఏరియాలోని రైతులకు యూరియా కొరత తీరనుందన్నారు. ఇక రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వరద ప్రభావిత మండలాల్లో పంటల నష్టాన్ని అంచనా వేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో తగిన చర్యలు తీసుకుంటోందని, త్వరలోనే కొరత సమస్య తగ్గిపోతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ చర్యలతో రైతాంగానికి గణనీయమైన ఉపశమనం కలుగుతుందనే ఆశ వ్యక్తమవుతోంది. యూరియా కొరతకు గల కారణాలు. తెలంగాణలో యూరియా కొరతకు గల కారణాలు చాలా ఉన్నాయి. ముందుగా వర్షాలు కురిసిన వెంటనే రైతులు ఒకేసారి పంటలు విత్తుతారు. దీంతో తక్కువ సమయంలోనే యూరియా డిమాండ్ విపరీతంగా పెరుగుతుంది. ఇది మొదటి కారణంగా నిపుణులు చెబుతున్నారు. యూరియా ప్రధానంగా పోర్టుల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వస్తుంది.

## రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా

# ఏపీ ప్రసిద్ధి: సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, ఆగస్టు29 :** ఆక్వా, బెవరేజెస్ రంగాల హబ్‌గా ఏపీ ఎదుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పెట్టుబడిదారులు ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా తదితర రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. వీటన్నిటికీ వేగంగా అనుమతులు ఇస్తా మని తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ లా.. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బిల్‌గేట్స్‌తో కలిసి ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఉద్ఘాటిం చారు సీఎం చంద్రబాబు.దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే వెళ్తున్నాయ ని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రైతుల కోసం అంతర్జాతీయంగా కొత్త మార్కెట్లను అన్వేషిస్తు న్నామని చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ డోర్న్ సిటీగా రూపుదిద్దుకు ంటోందని తెలిపారు. ఏపీలో 9 ఫుడ్ ప్రాసెసి ంగ్ పార్కులు ఉన్నాయని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఏపీ ఉందని ఉద్ఘాటించా రు.శుక్రవారం) ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరి ంగ్ సదస్సులో సీఎం చంద్రబా బు పాల్గొన్నా రు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సమ్మిట్‌ను సీఎం ప్రారంభించారు. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. విలువ జోడించిన ఫుడ్, సీఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో టీపీసీఐ ఈ సదస్సు నిర్వహి స్తోందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌ను విశాఖలో టీపీసీఐ నిర్వాహ కులు నిర్వహించారు. ఈ సమ్మిట్‌కు మంత్రి టీజీ భరత్, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, పెట్టుబడిదారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతిదారు లు, పరిశోధకులు, టెక్నాలజీ ప్రొవైడర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్, బెవరేజ్, ఆక్వా, ఇతర వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో ఉన్న అపారమైన అవకాశాలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాలసీలపై సీఎం చంద్రబాబు వివరించారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
శనివారం, ఆగష్టు 30 2025

# రాయన్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ మండలం ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
రాయిన్ పల్లి పంపింగ్ ఛానల్ ను పునరుద్ధరించాలి.నీటిలో కొట్టుకుపోయిన ఎనిమిది దిమ్మెలు, ధోనె 2వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి.విపత్తులో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు.. రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000 ఎకరాల్లో పంట పొలాలకు నీటిని అందిస్తున్నదాని అన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగు పైన నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనే. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మెలు దోనే కొట్టుకపోయిది అన్నారు.దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్లు అందించే వసతి పోయిది.కాబ్బటి 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు నీటి సౌకర్యం కలిగే వసతి కూడా లేకుండా పొయ్యింది అన్నారు. దీని వల్లనా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయి. ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలి.కెనాల్



ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను



వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు.వీరితోపాటు జడ్పీ ఉపాధ్య క్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్ , నాయకులు కిష్టయ్య ,రవీందర్ ఉన్నారు .

## మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు తగుముఖం పడుతున్నప్పటికీ ప్రజల ఏ వ్వరు చెరువులో కుంటలు వాగులు వద్దకు వెళ్ళరాదు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు



**మెదక్ ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు తగ్గుముఖం పడుతున్నప్పటికీ చెరువులు, కుంటలు, వాగులు, వంకలు ఇంకా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రవాహాలను దగ్గరగా వెళ్లి చూడటం, వాటి వద్ద ఫోటోలు లేదా సెల్ఫీలు తీయడం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, హెచ్చరించారు.అతిగా ఆసక్తి లేదా సెల్ఫీ మోజు కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకోవచ్చని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, వాగులు, వంకల దగ్గరికి వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అదేవిధంగా వర్షాలు తగ్గుతున్న సమయంలో కూడా అప్రమత్తంగా ఉండి, తమ భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలు పోలీసులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించి, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జి,రోడ్లను, కోతకు గురైన కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి.





**మెదక్.. రామాయంపేట మండలం ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి:** రామాయంపేట మండలంలోని కట్రియల్ నుండి పర్వతపూర్, కిషన్ తండా గ్రామాలకు వెళ్లే దారి అకాల వర్షా లకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డును,పుష్పలవాగు బ్రిడ్జి ను,కోతకు గురైన కాల్వలను, నీట మునిగిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలసి మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ శుక్రవారం పరిశీలిం చారు. అనంతరం క్యాట్రియల్ గ్రామంలో దగ్ధమైన పూరి గుడిసెను, తెగిన చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ సందర్భ ంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..వర్షానికి దెబ్బతిన్న రోడ్లను,కోతకు గురైన కాల్వలను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పర్వతాపూర్ కిషన్ తండా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపో యాని అన్నారు.వరదల కారణంగా రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా తాండ నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. రెండు రోజులుగా ప్రజలకు విద్యుత్ త్రాగునీరు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.మాజీ ఎమ్మెల్యే వెంట రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం,మాజీ సర్పంచ్ లు మైలారం. శ్యామ్, సుభాష్ రాథోడ్, స్వామి,నాయకులు శ్రీశైలం రెడ్డి, ఉమామహేశ్వర్,సుభాష్, కిషన్, ఈశ్వర్,శంకర్, విజయ్ ,రాజు, బిక్షపతి, సత్యపాల్, ప్రభాకర్, కుమార్,మాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరంతర వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**హవెలి ఘనపూర్ మండలం ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి:** హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పరిశీలించిన కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జి పరిశీలించారు. అర్మీ బృందం చేపట్టిన చర్యలు పరిశీలించారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించారు. బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సింధు రేణుక, ఎంపీడీవో కృష్ణమోహన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

# భారీ వర్షాల కారణంగా నిండుకుండలా జిల్లాలో చెరువులు

**- వినాయక నిమజ్జనాల సమయంలో**
**- భక్తులు తస్మాత్ జాగ్రత్త జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
పోలీసులు, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారుల సలహాలు సూచనలు పాటించాలిఅధికారుల అప్రమత్తంగా ఉండాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శు క్రవారం భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండు కుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురై నాయని ఇతర చెరువులు తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతు న్నాయన్నారు. వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ , పంచాయితీ అధికారుల సూచనలు సల హాలుతప్పకపాటిం చాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## సర్ధనలో ముంపు ప్రాంతాని అధికారులతో

**- పరిశీలించినా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా హవెలి ఘనపూర్ మండలం ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా హవేలిఘణపూర్ మండలం సర్ధనలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముంపు ప్రాంతంను పరిశీలించారు. పర్యటనలో భాగంగా మంజీర నది, పోచారం ప్రాజెక్టు వరద వల్ల జరిగిన నష్టం ప్రాంతంను పరిశీలించారు.వరద వల్ల నష్టం జరిగి ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు . రాత్రి వేళ భారీ వర్షం కురిసే సమయంలో మంజీరా నది ఉద్రుక్తి గమనిస్తూ ఉండాలని కార్యదర్శుని ఆదేశించారు. రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు .ఇట్టి కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ సింధు రేణుక, ఎంపీడీవో , కృష్ణమోహన్ మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి ఏవో భార్గవ్ గౌడ్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ సిఐ రాజశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది , పంచాయతీ సెక్రెటరీ అధికారులు , గ్రామ ప్రజలు , పాల్గొన్నారు

# అకాల వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



**- ఏరియల్ సర్వే కాదు.. ఫీల్డ్ సర్వే చేయాలి.**
**- రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోని బీజేపీ కేంద్ర మంత్రులు**
**- వర్షాలతో నష్టపోయినా ప్రజలకు నష్టపరిహారం చెల్లించకుంటే ఉద్యమం చేస్తాం**
**- విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ**



**మెదక్ ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్, కామారెడ్డి జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన గ్రామాలను, పోచారం ప్రాజెక్టు ను సిపిఎం బృందం పర్యటన చేసింది.అనంతరం కేవల్ కిషన్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జాన్ వేస్లీ మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని తెలిసిన ఎందుకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. 108 ఏండ్ల చరిత్ర కలిగిన ప్రాజెక్టు కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం కు లేదా అని ప్రశ్నించారు. 10,500 ఎకరాలు సాగు నీరు అందిస్తుందని,ప్రాజెక్టు కు ప్రమాదం జరిగితే 14 గ్రామాలు మునిగిపోతయని అన్నారు.రోడ్డులు తెగిపోవడం వలన జిల్లా కేంద్రం తో 60-70 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినయని, వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారని అన్నారు. జిల్లాలో 12 బస్తిలు, 8 గ్రామాలు నీటమునిగయని అన్నారు. దుప్సింగ్ తాండ నీటమునిగిన జిల్లా యంత్రాంగం సరిగా స్పందించలేదని అన్నారు. జిల్లాలో 107 చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడిందని అన్నారు. విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రామాయంపేట బాలికల హాస్టల్, మెదక్ పట్టణంలోని పాలి టెక్నికల్, జూనియర్ కళాశాల నీళ్లలో ఉంటే జిల్లా కలెక్టర్ ఎందుకు పర్యటన చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా5 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టం పై కేంద్రం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారులు తెగిపోతే కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు.ఇండ్లలోకి నీళ్లు రావడం వలన ప్రతి కుటుంబం సుమారు 15 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకుఆహారం,మంచి నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి అవసరం అయిన యూరియాను తీసుకురావడంలో బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు విఫలం చెందినరాని అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు బీజేపీ ఎంపీ లకు పట్టదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి జి నరసింహ రావు, యం అడివయ్య, వెంకట్రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం, కె మల్లేష్ పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్ధం

**- లయన్స్ క్లబ్ మెదక్ సిటిజన్ వారి చేయూత**




**మెదక్ ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గత నాలుగు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాల సందర్భంగా పోచారం డ్యామ్ ముంపుకి గురి అయిన సర్ధన గ్రామ ప్రజలను మెదక్ లోని జికేఆర్ గార్డెన్లోనికి తరలించారు మెదక్ జిల్లా సర్ధన గ్రామ ప్రాంత వాసులు జీకేర్ గార్డెన్ లో పునరావాసులై ఉన్న 300 మందికి మ. 12.30 నీ.లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టి నారూ
ఇట్టి సేవా కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు గందె సుధాకర్ నాగరాణి లయన్ క్లబ్ సెక్రటరీ కల్లూరి రాజేంద్ర ప్రసాద్ శ్రీదేవి ట్రెస్రర్ సందీప్ కంఠం మల్లేశ్ సుమలత వినయ్ చంద్ర శేఖర్ సిద్దిరెడ్డి బుము రెడ్డి రవీందర్ రెడ్డి సురేందర్ శంకర్ పాల్గొన్నారు. అన్న ప్రసాదం చేసిన లయన్స్ క్లబ్ దాతలకు సర్జన గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు తెలియజేశారు

# స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలి

## సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్.







**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఆగస్టు 29,** స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలని సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్ అన్నారు. శుక్రవారం స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ కు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్లో యాజ మాన్యాలతో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్, ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు. రద్దీ ఎక్కువ గా వుండే సమయాల్లో స్కూల్ పక్కన, యూ-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉంది. తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రణాళిక వేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవా లన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉందన్నారు. స్కూల్ సమయాల వేళలో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చునని తెలిపారు. స్కూల్ యాజమాన్యాలు కార్ పోలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించే అవకాశం ఉందన్నారు. బస్సు డ్రైవర్లకు నిరంతరం ఆల్కహాల్ పరీక్షలు నిర్వాహించాలి. తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చునని తెలిపారు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా సంబంధిత స్కూలు యాజమాన్యాలు స్పష్టమైన ప్రయాణ మార్గాలు, మార్గదర్శకాలు సూచించాలన్నారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు , ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ ఎస్సీ సీఈఓ నావేద్ ఖాన్, శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరీడియన్ స్కూల్ మాదాపూర్, ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ, ఎన్ఎఎస్ఆర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తదితర స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న.భారీ వర్షాలతో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## - బుడ్డ భాగ్యరాజ్.జిల్లా కాంగ్రెస్ నాయకులు




**చేగుంట ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు కోరారు.లి పాత ఇళ్లలో ఉన్నవారు కూలిపోయే దశలో ఉన్న ఇళ్ల నుండి సురక్షితప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు.నదులు, చెరువులు,వాగులు లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు వెళ్ళకూడదు అని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు.లి ఇంకా మరో రెండు,మూడు రోజులు భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ సూచించింది.కావున రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు అని కోరారు.

# రాజస్థాన్ జబల్పూర్ దాబాలో అక్రమ గ్యాస్ రవాణా

## - నిలదీసిన ప్రజా ప్రతినిధులపై దాడికి పాల్పడిన దాబా యజమాన్యం









**చేగుంట ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్** నార్సింగ్ మండలం వల్లూరు గ్రామ శివారులో నేషనల్ హైవే ఎన్ హెచ్ 44 అనుకొని ఉన్న రాజస్థాన్ జబల్పూర్ ధాబాలో కొన్నాల నుండి ఎల్ పి జి గ్యాస్ ని అక్రమంగా కమర్షియల్ గ్యాస్ బుడ్డీలలోకి నింపుతున్నారు. ఈ ఎల్పిజి గ్యాస్ యొక్క వాహనాలు చర్లపల్లి ఎల్ పి జి ప్లాంట్ నుండి మధ్యప్రదేశ్ లోని వెళ్లే ఎల్ పి జి బండ్ల నుండి ఒక్కో బంటు చొప్పున 15 సిలిండర్లను తీస్తున్నారు.అలా ఒక రోజుకు 15 నుండి 20 వాహనాల నుండి బండికి 15 చొప్పున గ్యాస్ ను తీయడం జరుగుతున్నది.గ్యాస్ తీసే సమయంలో చిన్న పొరపాటు జరిగిన అక్కడ అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం ఉంది ఇట్టి విషయమును తెలుసుకొని స్థానిక రిపోర్టర్లుదానిపైనిఘా వేశారు. ఈ ధాబాపై అధికారులు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నారు...

# అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నాం : ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్ :** ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకైనా బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తేల్చిచెప్పారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడారు. ఉత్తర తెలంగాణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి బురద రాజకీయం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీపైన బురదచల్లడానికి రేవంత్ రెడ్డి అసెంబ్లీని రాజకీయ వేదికగా వాడుకుంటున్నారు. అకాల వర్షాలు, వరదలతో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకు పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి అడ్డం పెట్టుకున్నారు. రాష్ట్రంలో వరదలు వస్తే సీఎం బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. తెలంగాణ హెలికాప్టర్‌ను రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డి పంపించారు. రేవంత్ రెడ్డికి అధిష్టానం మాత్రమే ముఖ్యం, ప్రజలు ముఖ్యం కాదు. అసెంబ్లీ సమావేశాలతో ప్రభుత్వం సాధించేది ఏంటి..? అని వివేకానంద నిలదీశారు.ఏరియల్ వ్యూను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలకు వాడుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి వింతగా ఉంది. వరదలకు రేవంత్ రెడ్డి హారతి పడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. ఓయూ పర్యటనలోను కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి బురదచల్లారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకు అయినా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంశంలో కమిషన్ వేసి తోకముడుచుకుంది. ఫార్ములా ఈ కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేయకుండా అవకాశం ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. యూరియాతో రైతులు, వరదలతో ప్రజలు రోడ్డు మీద ఉన్నారు. ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం. ప్రభుత్వానికి కోర్టుల్లో చివాట్లు ఎదురవుతున్నాయి అని వివేకానంద తెలిపారు.

# మెదక్ జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టిన వరదలు వీడడం లేదు గత 3 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మెదక్ జిల్లా అతలకుతలం అయింది







**మెదక్ రూరల్ ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**


మెదక్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుండి బుధవారం సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది గురువారం కూడా ఒక మోస్తారు వర్షం పడగ శుక్రవారం ముసురు పెట్టింది బుధవారం భారీగా కురిసిన భారీ వరదలతో చాలా ప్రాంతాల్లో రోడ్లు భారీగా గండిపడ్డాయి కాగా శుక్రవారం ఉదయం మెదక్ మండలం శమ్నాపూర్ గ్రామం వద్ద వరదలకు రైల్వే ట్రాక్ పూర్తిగా కొట్టుకపోయింది రైల్వేట్రాక్ నీట మునిగిపోయింది శమనాపూర్ గ్రామానికి చెందిన పట్నం శేఖర్ అనే రైతు స్థానిక మెదక్ సీఐ రాజశేఖర్ రెడ్డి కి సమాచారం ఇచ్చాడు మరియు రైల్వే అధికారులకు సమాచారం అందించాడు స్పందించిన అధికారులు రైళ్ల రాకపోకలు నిలిపివేశారు దీనివల్ల చాలా ముప్పు ప్రమాదం తప్పింది అని స్థానికులు అధికారులు అనుకుంటున్నారు స్థానిక సమాచారం ఇచ్చిన రైతు శేఖర్ ను పలువురు అధికారులు అభినందించారు

# అసెంబ్లీ సమావేశాలు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపధ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా - ఆర్డర్)- విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రేపటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలి. శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని గౌరవ సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలి. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని స్పీకర్ పేర్కొన్నారు. కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి. పెండింగ్లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధా నాలు పంపించాలి. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్థవంత మైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలి అని సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవస రమైన అధికారులను అందుబాటులో ఉంచుతాం. సభా నిర్వాహ ణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.

# మార్వాడీ గో బ్యాక్ ప్రచారంపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ



**సికింద్రాబాద్:** ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 'మార్వాడీ గో బ్యాక్' అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. కొన్ని సంఘాలు ఈ ప్రచారం జోరుగా చేస్తున్నాయి. తెలంగాణలో ఆర్థిక దోపిడీకి మార్వాడీలే కారణం అవుతున్నారని, గుజరాత్‌కు చెందిన వాళ్లు తెలంగాణలో వ్యాపారాలను శాసిస్తున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. అయితే ఈ 'మార్వారీ గో బ్యాక్' ప్రచారంపై తాజాగా ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. మార్వాడీ గో బ్యాక్ ప్రచారానికి అంత ప్రాముఖ్యత ఇవ్వకూడదని ఒవైసీ అన్నారు. "కొన్ని సోషల్ మీడియా ప్రచారాలు జరుగుతున్నాయని నా దృష్టికి వచ్చింది. దానికి ప్రాముఖ్యత ఇవ్వాలని నేను అనుకోను అని ప్రచారంపై తన స్పందన గురించి అడిగినప్పుడు ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు.కొన్ని సమస్యలు తలెత్తుతాయి కొన్ని సమస్యలు అక్కడక్కడ జరుగుతూనే ఉంటాయి, మీరు దానిని ఆ స్థాయికి విస్తరించాలనుకుంటే, అది మంచిది కాదు అని ఎంపీ అన్నారు. స్థానిక వ్యాపారులు, కొన్ని సంస్థలు, ముఖ్యంగా దళిత కార్యకర్తలు, రాష్ట్రంలో 'మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతు ఇస్తున్నారు. మార్వాడీ వ్యాపారులు కల్తీ వస్తువులు, నకిలీ ఉత్పత్తులను అమ్ముతున్నారని, దీనివల్ల స్థానిక వ్యాపారులకు భారీ నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లోని ఒక ఆభరణాల దుకాణం యాజమాన్యం కారు పార్కింగ్ విషయంలో జరిగిన వివాదంలో ఒక అణగారిన వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన తర్వాత ఈ ప్రచారం ప్రారంభమైంది. మార్వారీలు అనైతిక పద్ధతులను అవలంబిస్తున్నారని, స్థానిక వ్యాపారవేత్తలకు నష్టాన్ని కలిగిస్తున్నారని ఆరోపిస్తూ వాణిజ్య సంఘాలు, దళిత సంస్థలు 'మార్వారీ గో బ్యాక్' ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత ఈ సమస్య ఊపందుకుంది. మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతుగా ఆగస్టు 22న తెలంగాణలోని పలు జిల్లాల్లో బంద్ పాటించారు.

# యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు.

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు.పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది

# 'నంబర్ ట్రిక్' - చలాన్ల నుంచి తప్పించుకునేందుకు ప్రయాణికుల కొత్త ఎత్తుగడ



**హైదరాబాద్ :**రాష్ట్రంలో పోలీసులు వాహన తనిఖీలు పెంచారు. హెల్మెట్ ధరించకపోయినా, స్పీడ్‌గా వెళ్లినా జరిమానాలు విధిస్తున్నారు. ఈ జరిమానాలు తప్పించుకోవడానికి కొందరు వ్యక్తులు నెంబర్ ప్లేట్ కాకుండ, ఆ మొత్తం నెంబర్లో నుంచి ఓ అంకెను తొలగించి, రాజకీయ పార్టీలు, నాయకుల పేర్లు, నినాదాలు ముద్రించుకుని నడుపుతున్నారు. అయితే ఇలా చేసి పోలీసులకు చిక్కినప్పుడు సమాధానం చెప్పలేకపుతున్నారు. దీంతో నెంబర్ ప్లేట్ సరిగ్గా కనిపించకుండా ఉండానికి పేపర్ అంటించడం లేదా మట్టి రాస్తున్నారు. అది కనిపించదు అలాగే వాళ్లు ఎలా వెళ్లినా చలాన్ పడదని అనుకుంటారు.నెంబర్ ప్లేట్ కనిపించకుండా నానా విధాలుగా : కొందరైతే నెంబర్ ప్లేట్ కనిపించకూడదని కాలు అడ్డం పెడుతుంటారు. వెనక్కి తిరిగి నెంబర్? ప్లేట్?పై చేతులు పెడ్తారు. ఇలా చేసినప్పుడు బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిసార్లు లేకపోతే ఆరు నెంబర్ ఉంటే ఆరులో సగం కనిపించేలా మిగత దాన్ని పేపర్?తో కవర్ చేస్తారు. వాటికి క్లిక్ మనిపించినా సెర్చ్? చేస్తే వాహనం ఎవరిదో అన్న విషయం తెలియదు. నెంబర్ కూడా తప్పు అని చూపిస్తుంది. సాధారణ ప్రజలకు జరిమానాలు

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలి

**కట్టంగూర్, ఆగస్టు 23 :** గత బీఅర్ఎస్ ప్రభుత్వంలో నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరైన సుమారు రూ.150 కోట్ల నిధులను రాజకీయాలకు అతీతంగా ఖర్చు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కడైతే మంజూరైన నిధులు మార్చకుండా అక్కడే ఖర్చు చేసి పనులను పూర్తి చేయాలన్నారు. కేసీఆర్ గ్రామ

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శనివారం, ఆగస్టు 30 2025

# ఉత్తరాదిలో భారీ వర్షాలు హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు



**తిరువనంతపురం:** తమిళనాడులోని కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్‌లోని కాత్రా వరకు ప్రయాణించే హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. ఇవాళ కన్యాకుమారి నుంచి మధ్యాహ్నం 2.15 నిమిషాలకు ఈ రైలు బయలుదేరాల్సి ఉన్నది. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో భీకర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైలును రద్దు చేశారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో వర్షాల వల్ల రైలు సేవలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే.కథువా.. మాదోపూర్ పంజాబ్ లైన్‌లో రైల్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో వర్షం వల్ల రైల్వే ట్రాక్‌కు డ్యామేజ్ జరిగింది. ఈ నేపథ్యంలోనే హిమసాగర్(ట్రైన్ నెంబర్ 16317) వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రైలు కన్యాకుమారి నుంచి శ్రీ మాతా వైష్ణవో దేవి కాత్రాకు వెళ్తుంది. సాధారణ కేరళ ప్రజలు ఈ రైలుపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా అప్‌డేట్ చేసినట్లు తిరువనంతపురం రైల్వే స్టేషన్ పీర్వో తెలిపారు.హిమసాగర్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు వర్షాల వల్ల అనేక రైళ్లను రద్దు చేశారు. జమ్మూలో వానలు, వరదల వల్ల కాత్రాకు వెళ్లే సుమారు 38 రైళ్లను రద్దు చేసినట్లు ఢిల్లీలోని రైల్వేశాఖ పేర్కొన్నది. హిమసాగర్ రైలు సుమారు 3800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. దేశంలో అత్యంత ఎక్కువ దూరం ప్రయాణించే రైలు ఇదే. త్రికూట పర్వతాల్లో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రస్తుతం రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేశారు.

# రియల్టర్‌ను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే, ఐపీఎస్ అధికారి సహా 14 మందికి జీవిత ఖైదు



**అహ్మదాబాద్ :** 2018 సంచలనం సృష్టించిన బిట్‌కాయిన్ స్కామ్, కిడ్నాప్ కేసులో గుజరాత్‌లోని అహ్మదాబాద్ సిటీ సెషన్స్ కోర్టులోని ఏసీబీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే నళిన్ కోటడియా, అమ్రేలి మాజీ ఎస్పీ, ఐపీఎస్ అధికారి జగదీశ్ పటేల్ సహా 14 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. రాష్ట్ర రాజకీయ, పోలీస్ వ్యవస్థను కుదిపేసిన ఈ కుంభకోణంలో సూరత్ బిల్డర్ శైలేష్ భట్ కిడ్నాప్, 200 బిట్‌కాయిన్‌లను స్వాధీనం చేసుకోవడం, విడుదల చేసేందుకు రూ.32 కోట్ల డిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పటి ఎస్పీ జగదీశ్ పటేల్ నేతృత్వంలోని అమ్రేలి పోలీసు అధికారులు.. రాజకీయ ప్రముఖులు, మధ్యవర్తులతో కలిసి గాంధీనగర్ నుంచి బిల్డర్ శైలేష్ భట్‌ను కిడ్నాప్ చేసి ఓ ఫామ్‌హౌస్‌లో బందీగా ఉంచారు.రాష్ట్రం తరఫున కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమిత్ పటేల్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్కామ్ కాదు.. రాజకీయాలు, పోలీసులు.. అవినీతికి సంబంధించిన సంబంధం'గా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నళిన్, జగదీశ్ పటేల్‌తోపాటు అరెస్టయిన 15 మందిలో అప్పటి అమ్రేలి ఎల్‌సీబీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనంత్ పటేల్, సీబీఐ ఇన్‌స్పెక్టర్ సునీల్ నాయర్, న్యాయవాది కేతన్ పటేల్, వ్యాపారవేత్త కిరిత్ పలాడియా ఉన్నారు. జతిన్ పటేల్ అనే ఒక నిందితుడిని మాత్రమే కోర్టు నిర్దోషిగా విడుదల చేయగా.. మిగిలిన వారికి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పు చట్టానికి ఎవరూ అతీతులు కారని నిరూపిస్తోందని.. యూనిఫాంలో ఉన్నవారు, ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు కూడా వ్యవస్థీకృత నేరాల్లో పాల్గొని అధికారాన్ని దుర్వినియోగం చేయలేరని సీనియర్ సీఐడీ క్రైమ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

# ట్రాఫిక్ ఆంక్షలు వాహనదారులకు కీలక సూచన



**హైదరాబాద్, ఆగస్టు 29:** గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడి గూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిఫ్లై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు.ఆగస్టు 27వ తేదీన వినాయక చవితి పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ఊరు వాడ భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలి వచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్ శిథిలాల కిందే అనేక మంది



**ఉత్తరాఖండ్:** దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. తాజాగా ఉత్తరాఖండ్‌లో మరోసారి మేఘ విస్ఫోటం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు.చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్?మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ జిల్లాల్లోని పాఠశాలలను మూసివేశారు.

# ఎమ్మెల్యే సంచలన కామెంట్స్ నాకు ఏం జరిగినా ఈడీ అధికారులదే బాధ్యత

## - కోర్టులో చిత్రదుర్గ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పి



**బెంగళూరు:** 'నాకు ఏమైనా జరిగితే అందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద'ని చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పిపేర్కొన్నారు. అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల ఆరోపణల మేరకు ఈడీ అధికారులు గత వారం దాడి చేసి రూ.12 కోట్ల నగదుతో పాటు కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.సిక్కింలో అరెస్టు చేసిన వీరేంద్రపప్పిను బెంగళూరుకు తీసుకువచ్చిన ఈడీ అధికారులు ఐదు రోజుల కస్టడీ ముగిసిన మేరకు గురువారం కోరమంగళలోని 35వ సీసీహెచ్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఇదే సందర్భంలోనే న్యాయమూర్తి గజాననభట్ ముందు నిందితుడు వీరేంద్ర పలు వ్యాఖ్యలు చేశారు. తాగేందుకు కొళాయి నీరు ఇచ్చారని గాలి వెలుతురు లేని గదిలో బంధించారని, కనీసం కిటికీ కూడా లేదన్నారు. ఫుడ్ పాయిజన్‌తో శ్వాస ఆడక ఇబ్బంది పడ్డానన్నారు. కనీసం ఓ కుర్చీ లేదని ప్లాస్టిక్ కంటైనర్‌లో ఆహారం ఇస్తున్నారని తనకు ఏదైనా జరిగినా, తాను మృతిచె ందినా అందుకు ఈడీ అధికారులే కారకులన్నారు. తనపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇదే సందర్భంలోనే వీరేంద్ర తరుపు న్యాయవాదులు కనీస సౌకర్యాలు సమకూర్చాలని వాదించారు. పరిశీలిస్తామంటూ న్యాయమూర్తికి వివరించారు.

# జెండా కర్రలతో కొట్టుకున్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు



**పాట్నా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బిహార్‌లోని దర్భంగాలో జరిగిన కాంగ్రెస్ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యల వ్యవహారం అట్టుడికింది. పాట్నాలోని కాంగ్రెస్ కార్యాలయం వెలుపల బీజేపీ కార్యకర్తలు శుక్రవారంనాడు నిరసనకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పార్టీ జెండా కర్రాలతో ఉభయ వర్గాలు తలపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.ప్రధానమంత్రి తల్లిని అవమాన పరిచిన కాంగ్రెస్‌కు తాము గట్టి సమాధానం చెబుతామని బీజేపీ నేత నితిన్ నబీన్ తెలిపారు. 'ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటాం' అని అన్నారు. కాంగ్రెస్ సైతం బీజేపీపై విరుచుకుపడింది. ఈ ఘటన వెనుక ప్రభుత్వ ప్రమేయం ఉందని, నితీష్ చాలా తప్పుచేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్త డాక్టర్ అశుతోష్ అన్నారు.దర్భం గాలో.దర్భంగాలో గత బుధవారంనాడు యువజన కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీని, ఆయన తల్లిని అవమాన పరిచినట్టు ఆరోపణలు వచ్చాయి. జలేకి చెందిన కాంగ్రెస్ నేత నౌషద్ మహమ్మద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఘటనపై నౌషద్ ఆ తర్వాత క్షమాపణ చెప్పారు. ఘటన జరిగినప్పుడు తాను సమావేశంలో లేనని చెప్పారు. రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి ఈ ఆరోపణలు చేసినట్టు బీజేపీ ఫిర్యాదు చేయడంతో దర్భంగా పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. సిమ్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచినట్టు దర్భంగా పోలీసులు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.క్షమాపణకు బీజేపీ నేతల డిమాండ్‌ఈ ఘటనపై బీజేపీ విరుచుకుపడింది. రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ దిగజారుడుకు ఇది అద్దం పడుతుందని అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రిపైన, మరణించిన ఆయన తల్లిపైన వాడిన భాష గర్హనీయమని బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితిష్ కుమార్ ఖండించారు.

# ఉచితంగా ఉజ్వల కనెక్షన్, రూ.550కే గ్యాస్ సిలిండర్.




**ఢిల్లీ:**వంట గ్యాస్ సిలిండర్ రాకతో సమాజంలో ఊహించని మార్పులు వచ్చాయి. వంటల్లో వేగం పెరిగింది. కట్టెల పొయ్యితో బాధ, పొగతో వచ్చే అనారోగ్య సమస్యలు తప్పాయి. ఎల్పీజీతో ఇన్ని ప్రయోజనాలున్నా.. పేదరికం కారణంగా ఇప్పటికీ చాలా మంది కొనుగోలు చేయలేకపోతున్నారు. దీనికి తోడు వంట గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయి. పేద కుటుంబాలకు గ్యాస్ సిలిండర్‌ను చేరువ చేసేందుకు, వారి ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఈ పథకం కింద వంట గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీకి అందిస్తున్నారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 900 దాటగా.. కేంద్ర ప్రభుత్వం రూ. 550కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. ఈ పథకానికి ఎవరు అర్హులు ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఏడాదికి ఈ పథకం కింద ఎన్ని సిలిండర్లు ఇస్తారు తదితర పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.ప్రధాన మంత్రి ఉజ్వల యోజన అంటే ఏమిటిపేద కుటుంబాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు శుభ్రమైన వంట ఇంధనాన్ని అందించడం 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం' ముఖ్య ఉద్దేశం. ఈ పథకం కింద లబ్ధిదారులకు రూ.550కే గ్యాస్ సిలిండర్ అందజేస్తారు. ఏడాదికి 12 సిలిండర్లు ఇస్తారు. పొగతో నిండిన కట్టెల పొయ్యిల నుంచి విముక్తి పొందడమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఈ పథకం దోహదం చేస్తుంది. 2016 మే 1న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బల్లియాలో ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనిఉజ్వల యోజన కింద మొదటి దశలో దేశంలో 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారు. రెండో దశలో ( 2.0) డిసెంబర్ 2024 వరకు 2.34 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 12 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

# ఎన్నికల వేళ బిహార్‌కు రెండు వందేభారత్ రైళ్లు



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికకు సిద్ధమవుతున్న బిహార్‌లో రైల్ కనెక్టివిటీకి మరింత ఊతం ఇస్తూ అదనంగా మరో రెండు వందే భారత్ రైళ్లు రానున్నాయి. పాట్నా నుంచి ఈ రెండు రైళ్లు నడుస్తాయని, ఇప్పటికే రూట్ ప్లాన్ కూడా రూపొందించారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎప్పటి నుంచి ఈ రైళ్లు నడుస్తాయనేది ఇంకా ఖరారు కానప్పటికీ, ఈ ఏడాది చివర నుంచి సేవలు ప్రారంభిస్తాయని తెలుస్తోంది. బిహార్‌కు మోడ్రన్ వందే భారత్ స్లీపర్‌ను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించవచ్చని అంచనా వేస్తున్నరు.బిహార్‌కు రానున్న రెండు వందేభారత్ రైళ్లలో ఒకటి పాట్నా నుంచి అయోధ్య వరకూ నడుస్తుంది. ముజఫరాపూర్ మీదుగా నార్త్ బిహార్‌లో పలు టౌన్లను కలుపుతూ ఈ రైలు వెళ్తుంది. పాట్నా-అయోధ్య మధ్య 565 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల 45 నిమిషాలు పడుతుంది. పాటలీపుత్ర, హజీపూర్, ముజఫర్‌పూర్, బాపుధామ్ మోతిహారి, సుహౌలి, బెట్టాయ్, నార్కటియాగంజ్, బగహ, సీస్వా బజార్, గోరఖ్‌పూర్, బస్తీ, అయోధ్య థామ్‌లలో ఈ రైలు ఆగుతుంది. రాముని జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లేందుకు బిహార్ ప్రయాణికులకు ఈ రైలు మరింత సౌకర్యంగా ఉండనుంది. కాగా, రెండో రైలు పూర్నియా నుంచి ప్రారంభమవుతుంది. మాథేపుర, సహర్సా, ఖగరియా, హసన్‌పూర్ రోడ్, సమస్తిపూర్, ముజఫర్‌పూర్, పాటలీపుత్ర మీదుగా దానాపూర్ చేరుకుంది. రాష్ట్రంలో ఈస్ట్-టు-వెస్ట్ కనెక్టివిటీకి ఈ మార్గం ఎంతో వెసులుబాటుగా ఉండనుంది. రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ ఇటీవల ఢిల్లీలో ఈ రెండు రైళ్లను ప్రకటించారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ రెళు పట్టాల మీదకు వస్తాయన్నారు. ప్రయాణికుల డిమాండ్, ట్రావెల్ ఒత్తిళ్లను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు.

# బ్యూటిఫుల్ ప్రధానికి బిగ్ షాక్ షినవత్రాను తొలగిస్తూ కోర్టు తీర్పు



**థాయ్‌ల్యాండ్:** ప్రధాని పెటంగటార్న్ షినవత్రా కు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది.ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా.. తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది.దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు.. కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయని పేర్కొన్నది. ప్రధానమంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవి నుంచి తొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా షినవత్రా నిలిచారు.నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో.. మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె అయిన పెటంగటార్న్ షినవత్రా నూతన ప్రధానిగా గతేడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టారు. 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయిన ఆమె.. దేశంలో ప్రధాని పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు. రెండో మహిళా ప్రధానిగా కూడా చరిత్ర సృష్టించారు. అంతేకాదు, అందం, ఫ్యాషన్స్‌లోనూ స్టైల్ ఐకాన్‌గా, బ్యూటిఫుల్ పీఎంగా నెట్టింట విశేష ఆదరణ సొంతం చేసుకున్నారు. అయితే, ఓ ఫోన్ కాల్ ఆమె కొంప ముంచింది. పదవి చేపట్టిన ఏడాదికే దిగిపోవాల్సి వచ్చింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..